www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 19 | అక్టోబర్ | 2025 పేజీలు : 8



# బిసి బంద్ సక్సెస్

కదలని బస్సు, తెరుచుకోని దుకాణాలు
-స్తంభించిన జన జీవనం
-ఉమ్మడి జిల్లాలో ర్యాలీలు
-ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు



**బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బిసి జెఏసి ఇచ్చిన పిలుపు మేరకు శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బంద్ సంపూర్ణంగా, ప్రశాంతంగా జరిగింది.** తెల్లవారు జాము నుంచే వివిధ రాజకీయ పార్టీలు, బిసి సంఘాల నేతలు బస్ డిపోల వద్దకు చేరుకుని బస్సులను బయటకు రానివ్వకుండా అడ్డుకున్నారు. విద్యా సంస్థలు ముందే సెలవు ప్రకటించడంతో ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు పూర్తిగా మూతపడ్డాయి. వ్యాపార వర్గాలు సైతం బంద్‌కు మద్దతు ప్రకటించడంతో వ్యాపార సంస్థలు సైతం బంద్‌లో పాల్గొన్నాయి. ఎక్కడ దుకాణాలు తెరుచుకోలేదు. బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలను ఆందోళనకారులు మూసివేయించారు.మునుపెన్నడు లేని రీతిలో బంద్ నూటికి నూరు శాతం సంపూర్ణంగా, ప్రశాంతంగా జరిగింది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం కేంద్రాల్లోనూ, అన్ని మండల కేంద్రాల్లోనూ బంద్ ప్రశాంతంగా జరగగా ఈ సందర్భంగా బంద్‌కు మద్దతునిచ్చిన రాజకీయ పార్టీలు ర్యాలీలు నిర్వహించాయి.


సెంటర్ స్ప్రెడ్

-ప్రజాపక్షం/ఖమ్మం

# ఉద్యోగాల పేరుతో పెద్ద మొత్తంలో వసూళ్లు..!

- మధ్యవర్తికి బెదిరింపులు
- సెల్ఫీ వీడియో తీసుకొని ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి
- ఆలస్యంగా వెలుగులోకి..

8లో





# కాంగ్రెస్, బిజెపి బాహాబాహి

**-బీసీ బందులో మల్ల యుద్ధం చేసిన నాయకులు**
**-పోలీస్ స్టేషన్ కు చేరిన పంచాయితీ**
**-ఒకరిపై ఒకరు కేసులు నమోదు**



**ప్రజాపక్షం/సత్తుపల్లిః** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న బీసీ బందు సత్తుపల్లి పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలు లేకుండా శాంతియుతంగా జరుగుతుంది. అయితే భాజపా, టిఆర్ఎస్ నాయకులు వేరు, వేరుగా బిసి బందుకు తమ మద్దతును తెలుపుతూ ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు శాంతియుతంగా నిర్వహించుకుంటున్నారు. ఈ క్రమంలో తెల్లవారుజామున నాలుగు గంటల నుండి కాంగ్రెస్ శ్రేణులు కూడా మిగిలిన వామపక్ష నాయకులతో కలిసి బీసీ బందు నిర్వహించడం జరిగింది. మధ్యాహ్నం 12 గంటల వరకు శాంతియుతంగా దిగ్విజయంగా జరిగిన బీసీ బందులో ఒక్కసారిగా యుద్ధ వాతావరణం నెలకొంది. పట్టణంలోని రింగ్ సెంటర్లో కాంగ్రెస్, బిజెపి నాయకులు ఒకరికొకరు తారాసపడ్డారు. ఈ నేపథ్యంలో బిజెపి,కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లలో ముస్లిం లకు స్థానం కల్పించడం పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ బిజెపి శ్రేణులు పట్టణంలోని బస్టాండ్ సెంటర్ వద్ద ఆందోళన చేపట్టారు. బిజెపి శ్రేణులను కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని ఒకరిపై ఒకరు దాడి చేసుకునే వరకు వెళ్ళింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుండటంతో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చి గొడవ పెద్దది కాకండా ఆందోళన చేస్తున్న ఇరు వర్గాల వారిని చెదరగొట్టారు. అనంతరం భాజపా, కాంగ్రెస్ శ్రేణులు స్టేషన్ కు చేరుకొని ఒకరిపై ఒకరు కేసులు నమోదు చేసుకున్నారు.

## రాయితీపై వ్యవసాయ పనిముట్లు కొరకు దరఖాస్తుల సేకరణ

**ప్రజాపక్షం/సత్తుపల్లిః** వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద సత్తుపల్లి మండలంలోని రైతులకు చేతి పంపులు, బ్యాటరీ మ్యానువల్ పంపులు, పవర్ స్ప్రేయర్స్, తైవాన్ పంపులు, పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్, పవర్ వీడర్, మొక్కజొన్న షెల్లర్లు, గడ్డి కట్టలు కట్టె యంత్రాలు రాయితీ మీద కేటాయించడం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారి వై. శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24 వ తేదీ వరకు అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. చిన్న, సన్నకారు ఎసీ్స, ఎస్టీ, మహిళ రైతులకు 50% సబ్సిడీ, పెద్ద రైతులకు (5ఎకరాలు పైన ఉన్న రైతులు) 40% సబ్సిడీ మీద ఈ పనిముట్లు ఇవ్వబడునన్నారు. 1. ధరకాస్తు ఫారం, 2. ఆధార్ కార్డు ప్రతి,3. పట్టాదారు పాస్ బుక్కు ప్రతి, 4. రైతు యొక్క ఫోటోలు (2)లను సమర్పించాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు మీ దగ్గరలోని వ్యవసాయ విస్తరణ అధికారులను గాని మండల వ్యవసాయ అధికారిని గాని సంప్రదించాలని సూచించారు.

## సమాచార హక్కు చట్టానికి తూట్లు

**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని తెలగవరం గ్రామపంచాయతీ గోడకు ఏర్పాటుచేసిన సమాచార హక్కు చట్టం సూచిక బోర్డుపై తప్పులు తడకలతో తూట్లు పడుతున్నాయి. దీంతో ప్రజలు తికమక పడుతూ కార్యదర్శి ఎవరు ? ఎస్సై ఎవరు? ఇంకను గత రెండు సంవత్సరాల క్రితం బదిలీపై వెళ్లిన వారి పేర్లు సెల్ ఫోన్ నంబర్లు గోడలపై ప్రత్యక్షం కావడంతో ప్రస్తుతం ఉన్న కార్యదర్శి మార్పుకు తీరిక లేకపోవడంతో అదేవిధంగా ప్రదర్శనగా ఉంది. దీనిపై సూచిక బోర్డును సవరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఆ సారుకు తీరికలేదు వీరు తికమక పడుతుంటారు. ఆ సారు అంతే. వీరు ఇంతే.












# రోగుల పట్ల సేవాభావాన్ని కలిగి ఉండాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-వైట్ సెర్మనిలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**ప్రజాపక్షం/ఖమ్మం వైద్యవిభాగం :** వైద్య వృత్తి పవిత్రమైనదని, రోగుల పట్ల సేవా భావాన్ని వైద్యులు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో శనివారం నిర్వహించిన 2025 సంవత్సరపు వైట్‌కోట్ సెర్మనిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వైద్య కళాశాలలో సీటు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. 3 సంవత్సరాల క్రితం వైద్య కళాశాలను ఖమ్మం జిల్లాకు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రజలు వైద్యుల పట్ల అపార నమ్మకంతో తమ రోగాలకు చికిత్స చేయించుకునేందుకు వస్తారని, ప్రతి ఒక్కరూ వైద్యులను దైవ స్వరూపంగా చూస్తారని తెలపారు. ఇటీవల కాలంలో తమ కుటుంబంలోని ఒక్క సభ్యులకు కీలకమైన సర్జరీ నిమ్స్ ఆసుపత్రిలో విజయవంతంగా జరిగిందని, వైద్యులు లేకుండా మనకు ప్రియమైన వారి ప్రాణాలు కాపాడటం కష్టం అవుతుందని అన్నారు. వైద్య వృత్తి ఎన్నుకున్న విద్యార్థులు అకాడమిక్స్‌లో పట్టు సాధించడంతో పాటు మానవ శ్రేయస్సు కోసం ప్రయత్నించాలని, మన దగ్గర వచ్చే రోగులకు పేద, ధనిక భేదం లేకుండా వారికి చికిత్స అందించాలని అన్నారు. కోయంబత్తూర్‌కు చెందిన అరవింద్ అనే ఆప్తమాలిజిస్ట్ తన కెరీయర్‌లో వేల మందికి చికిత్స అందించి కంటి చూపు కాపాడారని, అదేవిధంగా ఇక్కడ ఉన్న వైద్యులు కూడా సేవాభావంతో ఉండాలని అన్నారు. వైద్యకోర్సులో ప్రాక్టికల్ పరిజ్ఞానం కోసం క్షేత్రస్థాయిలో పిహెచ్‌సిలలో పనిచేస్తున్నప్పుడు మన దగ్గరికి రోగులు వస్తున్నారని దృక్పథంతో పనిచేయాలని అన్నారు. విద్యార్థులు రీసెర్స్‌పై దృష్టి సారించాలని, ఫీల్డ్ విజిట్‌లో మనకు స్థానికంగా అధికంగా కనిపించే వ్యాధులు, దానికి గల కారణాలు పరిశీలించి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి ఆలోచనలు సైతం చేయాలని సూచించారు. అతుల్ ఘవాండే అనే రచయిత రాసిన చెక్‌లిస్ట్ మేనిఫెస్టో అనే పుస్తకం విద్యార్థులు చదవాలని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్న ఒత్తిడిని తట్టుకుంటూ మన విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు చెక్ లిస్ట్ ఎలా తయారుచేసుకోవాలి వంటి అంశాలు క్షుణ్ణంగా ఆ పుస్తకంలో పొందుపర్చారని అన్నారు. ప్రజలకు మన పట్ల ఉన్న నమ్మకాన్ని ఎప్పుడూ నిలబెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. వైద్యులు నైతిక విలువలను తప్పనిసరిగా పాటించాలని, రోగులు మనతో చెప్పే అంశాలను అనవసరంగా ఇతరులకు తెలియజేయరాదని అన్నారు. మనం చేస్తున్న వృత్తి పట్ల మనకు సంపూర్ణ పట్టు సాధిస్తే మనకు వృత్తి పట్ల అభిరుచి పెరుగుతుందని అన్నారు. వైద్యులు ఎప్పటికప్పుడు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని అన్నారు. 5 సంవత్సరాల ఎంబిబిఎస్ కోర్సు సమయంలో చదువు పట్ల శ్రద్ధ పెట్టాలని, తల్లిదండ్రుల ఆశలను పిల్లలు నెరవేర్చాలని, ప్రతి ఒక్కరూ మంచి వైద్యులుగా ఎదిగి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని అన్నారు. రాబోయే సోమవారం వెలుగులు నింపే దీపావళి పండుగ మనం జరుపుకుంటామని, అనారోగ్యం అనే చీకటితో నిండిన మనిషి జీవితంలో దీపావళి పండుగలాగా వైద్యులు కూడా వెలుగులు నింపుతారని కలెక్టర్ పేర్కొన్నారు. వైద్యులు తమ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ పెట్టాలని, ఒత్తిడి తగ్గించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు కలెక్టర్ వైట్ కోట్లు అందజేశారు. విద్యార్థులచే వైద్య వృత్తి నిబద్ధతతో నిర్వర్తిస్తామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్, డాక్టర్ రాజేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్‌లు డాక్టర్ సరిత, డాక్టర్ సృజన, డాక్టర్ వేణు, డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ రాంప్రసాద్, వైద్యకళాశాల ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, వైద్యవిద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మధిరలో విజయవంతమైన బిసిల బంద్



**ప్రజాపక్షం/ మధిర :** తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం, బిసి కుల సంఘాల ఆధ్వర్యంలో శనివారం మధిరలో నిర్వహించిన బిసిల బంద్ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, టిడిపి, సిపిఐ, సిపిఎం, బిఆర్‌ఎస్ ఇతర రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉదయం నుండి మధిర ఆర్టిసి డిపో నుండి బస్సులను రాకుండా నిలిపివేసి ధర్నా నిర్వహించారు. మధిర ప్రధాన వీధుల్లో వర్తక వాణిజ్య వ్యాపారాలను మూసి వేయించగా వ్యాపారస్తులు కూడా బంద్‌కు సహకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పార్లమెంట్‌లో బిసి రిజర్వేషన్ బిల్లు పెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాల్లో ఎంతకాలంగా బిసిలు వెనుకబడి ఉన్నారని, బిసిల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని, వెంటనే బిసిల రిజర్వేషన్ అమలు చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు బెజవాడ రవిబాబు, శీలం నర్సింహారావు, రామ నర్సయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, టౌన్ అధ్యక్షులు మిరియాల రమణగుప్తా, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు యార్లగడ్డ నర్సింహారావు, యర్రగుంట రమేష్, మున్నూరు కాపు నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ళ కృష్ణ, టౌన్ కార్యదర్శి దేవిశెట్టి కృష్ణ, లంకిమళ్ళ నాగేశ్వరరావు, ఆవుల కిరణ్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాలిక సురేష్, కర్నాటి రామారావు, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు ఇతర సంఘాల నాయకులు, బిజెని నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా స్కూల్ పేరుతో పేదల ఇళ్లు కూల్చొద్దు : సిపిఐ




**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** ప్రభుత్వ నూతన విద్యా విధానంలో భాగంగా తీసుకువచ్చిన యంగ్ ఇండియా స్కూల్ పేరుతో పేదల ఇళ్లను కూల్చొవద్దని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం అన్నారు. శనివారం అశ్వారావుపేటలో సిపిఐ ఆధ్వర్యంలో బాధిత ఇళ్ల నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ గతంలో అగ్రికల్చర్ కాలేజి పక్కన ఉన్న ఉద్యానవన పరిశోధనా స్థానంలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం కోసం భూమిని కేటాయించడం జరిగిందని, ఈ మధ్యకాలంలో స్కూళ్ల నిర్మాణం హైవే రోడ్డు పక్కన ఉన్నమలబారు పట్టు పరిశ్రమ ఉన్న భూమిలో కడుతామని అధికారులు చెప్పుతున్నారన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా హైవే రోడ్డు నుండి పల్లిగూడెం పొలాలకు వెళ్లే రోడ్డు పక్కన సుమారు రెండున్నర ఎకరాల్లో 140 కుటుంబాల వారు ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నారని, ప్రభుత్వాధికారులు, పోలీసులు ఇళ్లను ఖాళీ చేయాలని, ఖాళీ చేయకపోతే బుల్లోజర్లు పెట్టి ఇళ్లను కూల్చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. పేద ప్రజలు ఇళ్లు నిర్మించుకున్న భూమికి మలబారు పట్టు పరిశ్రమకి మధ్య రోడ్డు ఉందని, ఇది కావాలనే కొంతమంది స్థానిక నాయకులు చేస్తున్న కుట్ర అని అన్నారు. ఈ రెండున్నర ఎకరాల భూమి కావాలంటే పట్టు పరిశ్రమకి పక్కనే ఉన్న హార్టికల్చర్, కెమిలాయిడ్స్ భూమి తీసుకుంటే సరిపోతుందని, ఈ ఇళ్ళను కూల్చొవలసిన అవసరం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గుడిసెలు వేసుకున్న పేద ప్రజలకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గన్నిన రామకృష్ణ, నూకవరపు విజయ్‌కాంత్, చీపుర్ల సత్యవతి, జోగిరాజు, పట్టణ సహాయ కార్యదర్శులు సయ్యద్ జాకీర్, జక్కం బలరాం, సిద్ధి వెంకటేశ్వర నగర్, నలమల్ల గిరిప్రసాద్ నగర్, రజబ్‌అలీనగర్ వాసులు, సిపిఐ నాయకులు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన సమాచార హక్కు చట్టం కమిషనర్



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమాచార హక్కు చట్టం కమిషనర్ శ్రీనివాసరావు కలిశారు. శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని సమాచార హక్కు చట్టం కమిషనర్ శ్రీనివాసరావు కలిశారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం అమలు, సమాచార హక్కు చట్టం నిబంధనలు 4(1)(బి), 6(1)లపై పౌర సమాచార అధికారులకు అవగాహన కార్యక్రమాల నిర్వహణ, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఆర్టిఐ దరఖాస్తుల పరిష్కార మార్గం తదితర అంశాలపై కమిషనర్ కలెక్టర్‌తో చర్చించారు.

# రఘునాథపాలెంలో బంద్ సంపూర్ణం



**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బిసి సంఘాల ఐక్య వేదిక పిలుపు మేరకు నిర్వహించిన బిసి బంద్ రఘునాథపాలెం మండలంలో సంపూర్ణంగా సాగింది. శనివారం నిర్వహించిన బిసి బంద్‌కు మద్దతుగా సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో మండలంలో బంద్ నిర్వహించారు. రఘునాథపాలెం మండల కేంద్రంలో ఇల్లందు ప్రధాన రహదారి యాపిల్ సర్కిల్ వద్ద రాజకీయ పార్టీల నాయకులు బంద్‌లో పాల్గొని వాహన రాకపోకలను నిలిపివేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు నవీన్‌రెడ్డి మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో బిజెపి అనుసరిస్తున్న వైఖరిని ఖండించారు. పార్లమెంటులో చట్టం చేసి రాజ్యాంగంలో తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# మండలస్థాయి క్రీడల్లో ఛాంపియన్‌గా నిలిచిన శ్రీనిధి




**ప్రజాపక్షం/మధిర :** మధిర మున్సిపాల్టీ పరిధిలోని మడుపల్లి హైస్కూల్‌లో గత మూడు రోజులుగా జరుగుతున్న మండలస్థాయి పాఠశాలల క్రీడా పోటీల్లో మధిర శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతికనబర్చి మరోసారి సత్తాను చాటారు. జూనియర్ గర్ల్స్ కబడీ విభాగంలో ప్రథమస్థానం, సీనియర్స్ గర్స్ కబడ్డీలో ప్రథమ స్థానం, జూనియర్ బాయ్స్ కబడ్డీలో ప్రథమ స్థానం, సీనియర్ బాయ్స్ ఖోఖోలో ద్వితీయస్థానం, జూనియర్ బాయ్స్ ఖోఖోలో ద్వితీయ స్థానంలో నిలిచి ప్రతి విభాగంలోఅత్యంత ప్రతిభ కనబర్చి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ట్రోపిని మరోసారి సొంత చేసుకున్నారని పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ , ప్రిన్సిపాల్ అంజనబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనిధి విద్యార్థులు విద్యతో పాటు క్రీడా రంగంలోనూ అగ్రగాములుగా నిలవడం గర్వకారణమన్నారు. ఈ విజయానికి కృషి చేసిన పిడి ప్రవీణ్‌కుమార్, శివ, పిఇటి కరిష్మాలను ఆయన తో పాటు డైరెక్టర్ చంద్ ప్రత్యేకంగా అభినందించారు. మండల స్థాయిలో ప్రతిభచూపిన విజేతలను వారితో పాటు పాఠశాల ఇన్‌చార్చి ప్రిన్సిపాల్ డి.శ్రీను, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

# పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** మధిర మండలం మల్లారం గ్రామంలోని పత్తి పంటలను సిపిం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు ఆధ్వర్యంలో శనివారం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోపాలరరావు మాట్లాడుతూ అతివృష్టి వల్ల జిల్లా వ్యాప్తంగా పత్తి, పెసర పంట, ఇతర పంటలు త్రీవంగా దెబ్బతిన్నాయని అన్నారు. ప్రతి పంట ఎకరాకు రూ.25వేలు నుండి రూ.30వేల వరకు ఖర్చులు పెట్టగా ఒక ఎకరాకు కేవలం ఒకట్రెండు క్వింటాళ్ళ దిగుబడి మాత్రమే వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. కౌలు రైతులను అతివృష్టి ప్రభావం తీవ్ర ఇబ్బందులకు, అప్పులకు గురి చేసిందని అన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం కాని, నాయకులు కాని రైతుల వైపు కన్నెత్తి చూడటం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి అతివృష్టి వల్ల పంట నష్టంపై క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి బాధిత రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మందా సైదులు, మాజీ సర్పంచ్ ఉపేందర్, శాఖ కార్యదర్శి షేక్.ఉద్దండుసాహెబ్, మచ్చ అప్పారావు, గుండ్లవల్లి వెంకటేశ్వర్లు, కొంగర రంగయ్య, ఎర్ర నాగు, రమేష్, షేక్.సైదులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి బోరును ప్రారంభించిన ఎస్సై



**ప్రజాపక్షం/ బోనకల్ :** మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామ ప్రజలకు, పంట పొలాలకు వెళ్లే రైతు కూలీల సౌకర్యార్థం కాంగ్రెస్ పార్టీ నాయకులు మరీదు బరకయ్య ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేస్తున్న నూతన బోరును శనివారం స్థానిక ఎస్సై పొదిలి వెంకన్న ప్రారంభించారు. ఎన్నో సంవత్సరాలుగా తాగునీటి కోసం ఈ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న మరీదు బరకయ్య ఈ మంచినీటి బోరు ఏర్పాటు చేయటం పట్ల స్థానిక ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు, మాజీ ఎంపిటిసి పారా వెంకటమోహన్‌రావు, మల్లాది లింగయ్య, దేవాలయ కమిటీ అధ్యక్షులు తోటకూర వెంకటేశ్వరరావు, బుంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి బంద్‌కు సిపిఐ మద్దతు




ప్రజాపక్షం/అశ్వారావుపేట : బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బిసి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్‌లో భాగంగా శనివారం సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతూ పట్టణంలోని బిసి సంఘాలతో పాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సయ్యద్ సలీం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జనాభా ప్రాతిపదికన బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్‌లో బిసి బిల్లును ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గన్నిన రామకృష్ణ, నూకవరపు విజయ్‌కాంత్, చీపుర్ల సత్యవతి, జోగిరాజు, పట్టణ సహాయ కార్యదర్శులు సయ్యద్ జాకీర్, జక్కం బలరాం పాల్గొన్నారు.

## విజయవంతమైన రక్తదాన శిబిరం



ప్రజాపక్షం/ బోనకల్ : మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ప్రాంగణంలో పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా బోనకల్ పోలీస్ వారి సహకారంతో ఆశ్రయ సేవా సొసైటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎస్సై పొదిలి వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా మనిషి ప్రాణాలు నిలబెట్టడంతో పాటు ఇచ్చిన వారు సంపూర్ణ ఆరోగ్యంగా జీవిస్తారని, ప్రతి మనిషి మూడు నెలలకోసారి రక్తదానం చేయాలని సూచించారు. తలసేమియా బాధితుల కోసం ప్రతినెల రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఆశ్రయ సేవా సొసైటీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్‌కుమార్, ఇరుగు లెనిన్, భద్రునాయక్, ప్రేమ్‌కుమార్, ఆళ్ల మోహన్‌రావు, జెట్టం పుల్లయ్య, సంస్థ నిర్వాహకులు ఇరుగు నవీన్, తగరం రమేష్, కనకం జయసూర్య, కటకం రత్నాకర్, గణపారపు మురళీ, హరికృష్ణ, పోలీస్ అధికారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ్‌కి పిహెచ్‌డి అవార్డు



ప్రజాపక్షం/బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన కెవి నారాయణ్ "యాన్ ఎంరిచ్మెంట్ ఆఫ్ ఇండియన్ ఇంగ్లీష్" అనే అంశంపై పరిశోధనకు గానూ ఉత్తరప్రదేశ్‌లోని జెఎస్ యూనివర్సిటీ నుండి ఇంగ్లీష్‌లో పిహెచ్‌డి అవార్డు పొందారు. ప్రస్తుతం ఖమ్మంలోని ఒక ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంగ్లీష్ అసిస్టెంట్ ప్రొఫెసగా కమ్యూనికేషన్ స్కిల్స్ విభాగంలో పనిచేస్తున్నారు. సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా తన సొంత ఇన్స్టిట్యూట్ కెంబ్రిడ్జ్ స్పోకెన్ ఇంగ్లీష్ ద్వారా పేద విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్‌లో శిక్షణ ఇస్తూ ఎంతోమందికి ఆంగ్లభాషా నైపుణ్యాలు నేర్పించారు. కెవి నారాయణ్ పుట్టి పెరిగింది గ్రామీణ నేపథ్యం, డిగ్రీ వరకు పట్టుదలతో ఆంగ్లభాష మీద పట్టు సంపాదించి పొరుగు జిల్లాలో సైతం మంచి పేరుప్రఖ్యాతలు గాడించాడు. ఒక అంశం మీద ఆసక్తి, పట్టుదల ఉంటే ఏదయినా సాధించవచ్చని నారాయణ్ నిరూపించాడు. కెవి నారాయణ్‌కి పిహెచ్‌డి అవార్డు దక్కడం పట్ల మండల ప్రజలు, గ్రామస్థులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

## ములకలపల్లిలో బిసి బంద్ విజయవంతం



ప్రజాపక్షం/ములకలపల్లి: ములకలపల్లి మండల కేంద్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర వ్యాప్త బంద్‌లో భాగంగా వామపక్షాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల కార్యకలాపాలు బంద్ చేయించారు. ఈసందర్భంగా వామపక్షాల నాయకులు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఎండి యూసఫ్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు భాస్కర్ మాట్లాడుతూ బిసిలకు న్యాయమైన 42శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేయాలన్నారు. రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చి బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు ఊకంటి రవి కుమార్, నిమ్మల మధు, సిపిఐ పార్టీ నాయకులు నరాటి రమేష్, మాస్ లైన్ నాయకులు ఎర్రగొర్ల రామారావు, నూప సరోజిని, వామపక్షాల నాయకులు అనుమాండ్ల సాయి, ఇమ్మానీలు బైరు ప్రసాద్, వినోద్ కుమార్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బిసి బంద్ సంపూర్ణం ప్రశాంతం

-కదలని బస్సులు - తెరుచుకోని దుకాణాలు
-మూతపడిన విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు
-ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రదర్శనలు, ఆందోళన
బంద్‌కు సిపిఐ సంపూర్ణ మద్దతు










ప్రజాపక్షం/ఖమ్మం : బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బిసి సంఘాల ఐక్యవేదిక ఇచ్చిన బంద్ శనివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంపూర్ణంగా, ప్రశాంతంగా జరిగింది. బంద్‌కు రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు మద్దతు ప్రకటించగా అన్ని వర్గాల ప్రజలు బంద్‌కు సహకరించడంతో బంద్ సంపూర్ణంగా జరిగింది. ఆర్టిసి బస్సులు రోడ్లపైకి రాలేదు. తెల్లవారుజామునే బిసి సంఘాల నాయకులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు బస్‌డిపోల వద్దకు చేరుకుని బస్సులను బయటకు రానివ్వలేదు. ఖమ్మం నగరంలో పెద్ద సంఖ్యలో ఆందోళనకారులు అన్ని ప్రాంతాలలో పర్యటిస్తూ దుకాణాలను మూయించారు. ప్రభుత్వ కార్యాలయాల వద్దకు వెళ్లి గేట్లు వేసి కార్యాలయాలను మూయించారు. బంద్‌తో నగరంలోని ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారాయి. ఆటో కార్మిక సంఘాలు కూడా మద్దతు ప్రకటించడంతో ఆటోలు తిరగలేదు. పాత బస్టాండ్ వద్ద జరిగిన సభలో వివిధ రాజకీయ పక్షాలు, బిసి సంఘాల నేతలు మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాల్సిందేనని ఈ విషయంలో రాజీ లేదన్నారు. బిసి రిజర్వేషన్ల విషయాన్ని తొమ్మిదవ షెడ్యూల్ చేర్చి రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. బిసి రిజర్వేషన్ అమలయ్యేంత వరకు ఆందోళన కొనసాగుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు పెట్టి ఆమోదింపజేయాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికనే రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. బిసి రిజర్వేషన్ అమలు ద్వారానే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. బంద్‌లో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్‌కె జానిమియా, మహ్మద్ సలాం, కాంగ్రెస్ నాయకులు, గిడ్డంగుల సంస్థ కార్పోరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మి నారాయణ, సిపిఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి వై. విక్రం, బిఆర్‌ఎస్ నాయకులు ఆర్‌జెసి కృష్ణ, సిపిఐ (ఎంఎల్)మాస్‌లైన్ నాయకులు గోకినేపల్లి వెంకటేశ్వరరావు, ఆవుల అశోక్, టిడిపి నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, బిసి సంఘాల నాయకులు బిచ్చాల తిరుమలరావు, మేకల సుగుణరావు, న్యూడెమోక్రసీ నాయకులు, వివిధ కుల సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

### బిజెపి ద్వంద వైఖరిని విడనాడాలి : బాగం

బిసి సంఘాలు ఇచ్చిన పిలుపుకు ఖమ్మంలో సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. తెల్లవారుజామునే సిపిఐ కార్యకర్తలు బస్‌డిపో వద్దకు చేరుకుని బస్సులు బయటకురాకుండా అడ్డుకున్నారు. నగరంలోని అన్ని ప్రధాన రహదారుల వెంట తిరుగుతూ దుకాణాలు, బ్యాంకులు, విద్యా సంస్థలను, బంక్‌లను మూయించారు. సిపిఐ కార్యకర్తలు ఖమ్మంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు మాట్లాడుతూ బిజెపి రిజర్వేషన్ల విషయంలో దొంగాట ఆడుతుందన్నారు. రాష్ట్రంలో బిసి సంఘాలు రిజర్వేషన్ గురించి పోరాడుతుంటే బిజెపి ఆ సమస్యను పరిష్కరించకుండా ద్వంద వైఖరిని అవలంభిస్తుందన్నారు. రాష్ట్ర శాసన సభ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన బిల్లుకు మద్దతునివ్వకుండా ఆరు నెలలుగా తొక్కిపట్టారని ఆయన తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి బిసి రిజర్వేషన్ల విషయాన్ని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చి రిజర్వేన్‌ను అమలు చేయకుండా రోడ్లపై బంద్‌కు మద్దతు పేరుతో షో చేస్తుందని ఆయన ఆరోపించారు. బిసి రిజర్వేషన్ల సాధనకు బిజెపియే అడ్డు అని హేమంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, నాయకులు యర్రాబాబు, ఎస్‌కె జానిమియా, సిద్దినేని కర్ణకుమార్, శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, పగడాల మల్లేష్, ఏనుగు గాంధీ, నూనె శశిధర్, నానబాల రామకృష్ణ, పీట్ల కృష్ణమూర్తి, వరదా నర్సింహారావు, శ్రవణ్, మోహన్‌రావు, తాటి నిర్మల, పగిళ్ల వీరభద్రం, బాబు, రావుల హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో బిసి బంద్ విజయవంతం

మద్దతు తెలిపిన తుమ్మల, రాగమయి



ప్రజాపక్షం/సత్తుపల్లి: జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం జరిగిన తెలంగాణ బంద్ సత్తుపల్లి పట్టణంలో విజయవంతమైంది. తెల్లవారుజామున నాలుగు గంటల నుండి అఖిలపక్ష నాయకులు బస్ డిపోకు చేరుకుని బస్సులు కదలకుండా ఆందోళన నిర్వహించారు. అక్కడి నుండి ప్రారంభమైన బంద్ పట్టణంలో శాంతియుత వాతావరణంలో వ్యాపారుల స్వచ్ఛంద మద్దతుతో బందు విజయవంతమైంది. బీసీ బందుకు పట్టణంలోని వీధి వ్యాపారుల నుండి కార్పొరేట్ స్థాయి వ్యాపారుల వరకు పూర్తి సహాయ, సహకారాలు అందించి, తమ షాపులు బంద్ పెట్టారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ బీసీ బంద్‌కు మద్దతుగా అఖిలపక్ష నాయకులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సత్తుపల్లి పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ బీసీ జేఏసీ బంద్‌కు తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నియోజకవర్గం శాసనసభ్యులు డా.మట్టా రాగమయి దయానంద్ లు మద్దతు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి తుమ్మల మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం అన్నీ విధాలుగా పోరాడుతామన్నారు.రాహుల్ గాంధీ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. బీసీ బంద్ తో బిజెపి కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని, బీసీ లకు కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడు అండగా ఉంటుందన్నారు.ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో బీసీలకు న్యాయం చేయాలని చూస్తుంటే, కేంద్ర ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. కేంద్రంలో మద్దతు తెలపని బిజెపి, రాష్ట్రంలో మాత్రం బీసీ బందుకు మద్దతు తెలపటం విడ్డూరంగా ఉందన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ 22 నెలల మీతో మధనం అనంతరం మేధావులతో చర్చించి బీసీ రిజర్వేషన్ అమలుకు జీవో నెంబర్ 9 ని అమలుచేస్తే, కొన్ని రాజకీయ పార్టీలు జీవో నెంబర్ 9 ని అడ్డుకొని బీసీలు తినే అన్నంలో మన్నుపోస్తున్నాయని మండిపడ్డారు. బీసీలను అణగదొక్కాలని చూస్తున్న వారిని అదః పాతాళంలోకి తొక్కే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, సిపిఐ నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, తడికమళ్ళ యోబు, సిపిఎం నాయకులు మోరంపూడి పాండురంగారావు, సర్వేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు శరత్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, కమల్ పాషా తదితరులు పాల్గొన్నారు

# బిసి బంద్ విజయవంతం

- నిలిచిపోయిన వాహనాల రాకపోకలు
- నిర్మానుష్యంగా మారిన ఆర్‌టిసి బస్టాండ్
- రోడ్లపై నినాదాలు చేసిన అఖిలపక్ష నేతలు
- మోకాళ్లడ్డుతున్న మోడి : రావులపల్లి రవికుమార్







ప్రజాపక్షం/భద్రాచలం : బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ శనివారం తలపెట్టిన బంద్ భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా విజయవంతమైంది. భద్రాచలం నియోజకవర్గ కేంద్రంతో పాటు దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో ఉదయాన్నే రోడ్లపైకి చేరుకున్న సిపిఐ, సిపిఎం, న్యూడెమోక్రసీ,కాంగ్రెస్, బిఆర్‌ఎస్, బిజేపి నాయకులు వారివారి పార్టీ జెండాలతో రోడ్లపై బైఠాయించి నినాదాలు చేసారు. వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఆర్‌టిసి బస్టాండ్ ప్రాంగణంలో బస్సులు లేక వెలవెలబోయింది. హోటళ్లు, దుకాణాలు మూతపడ్డాయి. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్ సమంజసమే అన్నారు. కేంద్రంలోనికి బిజెపి ప్రభుత్వం 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించేందుకు మోకాళ్లడ్డుతోందన్నారు. దీనిని తెలంగాణ సమాజం తిప్పికొట్టి కేంద్రానికి బుద్ధి చెప్పాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగాఉన్న బిసిలంతా రోడ్లపైకి వస్తే ప్రభుత్వాలకు అప్పుడైనా కనువిప్పు కలుగుతుందని చెప్పారు. బిసి వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా సముచిత స్థానాన్ని ఇచ్చిన వారు అవుతారని, అప్పుడే వారికి తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు. దీనిపై రాష్ట్ర చట్టసభల్లో ఆమోదం చేసి పంపితే ఆ బిల్లుపై కేంద్రం ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వమే సంపూర్ణ మద్దతు తెలుపుతుంటే కేంద్రానికి వచ్చిన నష్టమేంటో చెప్పాలన్నారు. అనంతరం సిపిఎం నాయకులు ఏజే రమేష్, మాస్‌లైన్ నాయకులు కెచ్చల రంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు తమ్మళ్ల వెంకటేశ్వరావు, బిఆర్‌ఎస్ నాయకులు ఆకోజ్ సునీల్ కుమార్ మాట్లాడుతూ అధిక సంఖ్యాకులుగా ఉన్న బిసిలకు సామాజిక, రాజకీయ, ఆర్థిక పరమైన తీవ్ర నష్టం, అన్యాయం జరుగుతోందన్నారు. ఇప్పటికైనా కేంద్ర స్పందించి బిల్లుకు ఆమోదం తెలిపేలా చర్యలు తీసుకోవాలని, లేదంటే ఇంతకంటే బలమైన ఉద్యమాలు చేసేందుకు వెనుకడుగు వేసేది లేదని హెచ్చరించారు. బిజెపి నాయకులు సైతం బంద్‌లో పాల్గొని కాషాయం జెండాలతో రోడ్లపై తిరుగుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలంటూ నినాదాలు చేశారు. ఈ బంద్‌లో సిపిఐ నాయకులు మారెడ్డి శివా జీ, ఏపూరి వెంకటేశ్వరరావు, ఎస్‌విఎస్ నాయుడు, మీసాల భాస్కర్ రావు, కంభంమెట్టు శ్రీనివాస్, శోభన్, కుమారి,ఉమా, సూరిబాబు, సాయి, ప్రకాష్, సెల్వన్, చందు, సంతోష్, చిన్ను, సాయికుమార్, అఖిలపక్షం నేతలు గద్దం స్వామి, లక్ష్మీ, నాగరాజు, శ్రీనివాసరావు, బొలిశెట్టి రంగారావు, ఆయా పార్టీల సభ్యులతో పాటు కుల, సామాజిక, విద్యార్థి, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో బిసి బంద్ సంపూర్ణం



ప్రజాపక్షం/కూసుమంచి: బిసిలకు 42శాతం రిజర్వేషన్ల సాధనకై శనివారం జరిగిన తెలంగాణ బంద్ కార్యక్రమంలో కూసుమంచి మండల బిఆర్‌ఎస్ పార్టీ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ప్రజాపంద, మాస్‌లైన్, సిపిఐ, టిడిపి, బిసి ప్రజా సంఘాలు పాల్గొన్నాయి. మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించి దుకాణ సముదాయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు మూసివేయించారు. తదనంతరం బస్టాండ్ సెంటర్‌లో కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిలపక్ష నాయకులు మహమ్మద్ ఆసిఫ్ పాషా(బిఆర్‌ఎస్), ఎడవెల్లి రమణారెడ్డి(సిపిఎం), జజ్జురి వెంకటరామిరెడ్డి, ఐ వెంకన్న(న్యూడెమోక్రసీ), శీలం రామకృష్ణ(బిసి సంఘం), బారి మల్సూరు(యాదవ సంఘం), ఆజాద్(మాస్‌లైన్), నలగాటి రామనాథం(టిడిపి)లు మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల పెంపుపై కాంగ్రెస్, బిజెపిల వైఖరిని విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్‌లు పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్‌లో పెట్టిన బిజెపి ఇప్పుడు బంద్‌లో పాల్గొనడం, బిసిలను మభ్య పెట్టడమే అని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తరహా బిసి రిజర్వేషన్లపై ముందుకు వెళ్లకపోవడం బిజెపి వైఖరి తేటతెల్లమవుతుందన్నారు. అసెంబ్లీ, కౌన్సిల్‌లలో బిల్లులు పాస్ చేసి కేంద్రంపై కొట్లాడకుండా, ప్రజాస్వామ్యం పద్ధతిలో ముందుకు వెళ్లకుండా ఉత్తుత్తి జీవో ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ బిసిలను మోసం చేస్తుందని అఖిలపక్షాలు ముందున్నా ఢిల్లీలో పోరాటానికి కాంగ్రెస్ పార్టీ ముందుకు రాకపోవడం కాంగ్రెస్ వైఖరికి నిదర్శనమని అన్నారు. ఈ రెండు జాతీయ పార్టీలు బిసిలను వంచిస్తున్నాయని, కాంగ్రెస్ బిజెపిలు దొందు దొందేనని, బిసి రిజర్వేషన్ల పెంపుపై వీరికి మాట్లాడే కనీస అర్హత లేదని అన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల వీరయ్య, సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజు, మల్లెల సన్మతారావు, బిక్కసాని గంగాధర్, కొక్కిరేణి వెంకన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు చెరుకుపల్లి వీరయ్య, మాతంగి రామస్వామి, బిఆర్‌ఎస్ నాయకులు మల్లిడి వెంకటేశ్వరరావు, బానోత్ కిషన్ నాయక్, బానోతు బిక్షం నాయక్, కొమ్ము వెంకటేశ్వర్లు, నలగాటి నాగేశ్వరరావు, గోపే రాము, వడిత్య బాలకృష్ణ, టిడిపి నాయకులు గోవింద ఎల్లయ్య, వడ్త్యా సైదులు, సైదుబాబు, ఎస్‌కే అల్లి, చారి, మాస్ లైన్ నాయకులు చేపల సత్యనారాయణ, రేపాకుల శివలింగం, బిసి నాయకులు దాసరి వెంకన్న, కట్ల నాగేశ్వరరావు, మక్కపల్లి రామకృష్ణ, ఐఎఫ్‌టియు కార్మిక వర్గ నాయకులు గోపే రవి, కనకం గోపాల్, బానోత్ లింగ, సైదులు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బిసిల అభివృద్ధి కొరకే 42శాతం రిజర్వేషన్‌ను అమలు చేయాలి

-ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణ



ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి: మండల ప్రధాన కేంద్రంలో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన రాష్ట్ర బంద్‌ను అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వనమా గాంధీ, మండల నాయకులు పర్సా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణ, ఓబీసీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ అడపా హరిక పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఏ జారే మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని, జనాభాలో ఎవరి సంఖ్య ఎంత ఉంటుందో, వారికి ఆ మేరకు రిజర్వేషన్లు ఉండాలన్న రాహుల్ గాంధీ ఆశయాన్ని ఇక్కడ అమలు చేసే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. నిజంగా బిసిలపై బిజెపికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు చొరవ తీసుకుని రాష్ట్రపతిని అఖిలపక్షంతో కలవటానికి ముందుకు రావాలని కోరారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్ల కోసం చట్టపరంగా, న్యాయపరంగా పోరాటం కాంగ్రెస్ పార్టీ చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, యూత్ కాంగ్రెస్, యువజన సంఘం నాయకులు, ఎస్సీ సెల్, మైనార్టీ సెల్, ఎస్టీ సెల్, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎన్‌ఎస్‌యూఐ కాంగ్రెస్ కిసాన్ సెల్, సేవాదళ్ కాంగ్రెస్ ఉన్నారు.

## ఆళ్లపల్లిలో బంద్ విజయవంతం



ప్రజాపక్షం/ఆళ్లపల్లి: బిసిల రిజర్వేషన్లు న్యాయమైన వాటా కోసం రాష్ట్ర వ్యాప్త బంద్ పిలుపులో భాగంగా ఆళ్లపల్లిలో బంద్ విజయవంతమైంది. ఈ బంద్‌కు కాంగ్రెస్, బిఆర్‌ఎస్, సిపిఐ, టిడిపి, న్యూడెమోక్రసీ, ఎమ్మార్పీఎస్ మద్దతు తెలిపారు. ఆళ్లపల్లిలో పెట్రోల్ బంక్‌లు, పాఠశాలలో, వ్యాపార వర్గాలు బంద్ పాటించాయి. బంద్‌కు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చేటు చేసుకోకుండా ఎస్ఐ సోమేశ్వర్ భద్రతా చర్యలు చేపట్టారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆళ్లపల్లి మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, సిపిఐ నాయకులు రాంబాబు, సహదేవ్, మల్లేష్, బిక్షం, సమ్మయ్య, నవీన్, శివ, గణేష్, నాగరాజు, హరీష్, లక్ష్మణ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామ నరసయ్య, కాంగ్రెస్ నాయకులు సమ్మయ్య, శ్రీకాంత్, తాళ్లపల్లి వెంకన్న, శ్రీధర్, సంపత్ సాయి, వెంకన్న, బిఆర్‌ఎస్ నాయకులు పిఏసిఎస్ డైరెక్టర్ హఫీజ్, ఆదాం, న్యూడెమోక్రసీ నాయకులు బత్తిని సత్యం, టిడిపి నాయకులు పరమేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కండె రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మేక సజ్జనని ఘనంగా సన్మానం



ప్రజాపక్షం/బూర్గంపాడు: మండల కేంద్రంలోని పాండవులు బస్తీకి చెందిన మేకపున్న పెద్ద కుమార్తై సృజన రాష్ట్ర స్థాయి అండర్ 19 ఫుడ్ బాల్ జట్టుకు ఎంపికైంది. ఈవిషయం తెలిసి వారి నివాసానికి వెళ్లి మాజీ జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత అభినందనలు తెలియజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షులు గోనెల నాని, మాజీ జెడ్‌పిటిసి భూపల్లి నరసింహారావు, కోట రమేష్, బొల్లు రవి, మాజీ వార్డు సభ్యులు సౌకత్ అలీ, బర్ల సత్యనారాయణ, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రుగొండలో బిసి బంద్ విజయవంతం



ప్రజాపక్షం/చంద్రుగొండ: బిసి సంఘాల పిలుపు మేరకు చంద్రుగొండలో అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. శనివారం చంద్రుగొండ ప్రధాన సెంటర్‌లో స్వచ్ఛందంగా షాపులు, హోటల్లు, బ్యాంకులు, ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేశారు. అఖిలపక్ష పార్టీలు కాంగ్రెస్, బిఆర్‌ఎస్, సిపిఐ, బిజెపి, న్యూడెమోక్రసీ, సిపిఎం, టిడిపి తదితర పార్టీలు బంద్‌లో పాల్గొన్నారు. ఆ పార్టీల నాయకులు ర్యాలీ నిర్వహించి, బిసిలకు మద్దతుగా పలు నినాదాలు చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో బిసిలు అధిక శాతం ఉన్నారని అన్నారు. 42శాతం రిజర్వేషన్‌పై హైకోర్టు స్టే విధించడంతో బిసి కులాలు నిరాశ చెందారని, కొంత మంది వ్యక్తిగత ప్రయోజనాల కారణంగా హైకోర్టు స్టే విధించిందన్నారు. అవసరమైతే సుప్రీం కోర్టులో పోరాడి బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అందే వరకు పోరాడుతామన్నారు. ఈకార్యక్రమంలో పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## బిసి బంద్ కారేపల్లిలో విజయవంతం



ప్రజాపక్షం/కారేపల్లి: బిసి రిజర్వేషన్ అమలు కోసం కారేపల్లిలో అఖిలపక్షం నేతలు శనివారం నిర్వహించిన బంద్ విజయవంతమైంది. కాంగ్రెస్, బిఆర్‌ఎస్, బిజెపి, తేదేపా, సీపీఐ, సీపీఎం, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తక్షణమే బిసి రిజర్వేషన్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## బిసిలను మోసం చేస్తున్న కాంగ్రెస్



ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి: అన్నపురెడ్డిపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన సందర్భంగా తెలుగు దేశం పార్టీ భారతీయ జనతా పార్టీ సంయుక్తంగా రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు జుబ్బురు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిసి రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుందని, ఎప్పటికప్పుడు ఏదో ఒక సమస్యను తీసుకువచ్చి రాష్ట్ర అభివృద్ధిని కుంటూపడేలా చేస్తుందని పాలన గాడి తప్పిందని, బిసి రిజర్వేషన్లపై ఇంత వరకు పార్లమెంట్‌లో బిల్లు పెట్టకుండా సొంత నిర్ణయాలు తీసుకొని రాజ్యాంగ విరుద్ధమైన పనులు చేస్తుందని, తప్పంతా బిజెపిదింటూ ప్రజలను మభ్యపెట్టే పని చేస్తుందని, బిజెపిపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు జటంకి కృష్ణ, తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు పానుగంటి రామారావు, బిజెపి మండల నాయకులు నాగల్ల నరసింహారావు, యన్నం శ్రీను, వెంకటేశ్వర్లు, పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభను విజయవంతం చేయండి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**



ప్రజాపక్షం/కారేపల్లి: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి వందేళ్లు కావస్తున్న సందర్భంగా డిసెంబర్ 26న సిపిఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభను ఖమ్మంలో నిర్వహిస్తున్న సందర్భంగా ఆ సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. శనివారం కారేపల్లి క్రాస్ రోడ్‌లో పుచ్చకాయల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కారేపల్లి, కామేపల్లి మండలాల సంయుక్త కౌన్సిల్ సభ్యుల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ భారత దేశములో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక జాతీయ రాజకీయ పార్టీ సిపిఐ మాత్రమేనని, 1925 డిసెంబర్ 26న మొట్టమొదటిగా పార్టీ ఏర్పడినప్పుడు అనేక నిర్బంధాలను ఎదుర్కొందని నిషేధానికి గురైనప్పటికీ ఆనాడు సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని మిలిటెంట్ పోరాటాలు నిర్వహించిందన్నారు. స్వాతంత్ర అనంతరం కార్మికుల హక్కులు రైతులు వ్యవసాయ కార్మికులు మహిళలు యువకులు విద్యార్థుల సమస్యల పరిష్కారం కొరకు సమరశీల పోరాటాలు నడిపిందని తెలిపారు. బ్యాంకుల జాతీయకరణ పోడు భూముల పట్టాలు సమాచార హక్కు చట్టం లాంటి అనేక ప్రజా ఉపయోగ చట్టాలు సిపిఐ పోరాటాల ద్వారా వచ్చినవేనని అన్నారు. పార్టీ ఉత్సవాలను ఇంటింటా ప్రచారం చేస్తూ నిధులు సమీకరణ చేయాలని కోరారు. అనంతరం జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ అన్ని వర్గాలకు అజాత శత్రువు అని మన పార్టీ ఎప్పుడు కావాలని వ్యాపార వర్గాన్ని గాని ఉద్యోగ వర్గాన్ని గాని రైతాంగానే కార్మికులు గాని ఇబ్బందులు పెట్టలేదని మనం ఎవరు దగ్గరకు పోయినా మన పార్టీకి ఉదారంగా నిధులు ఇస్తారని, గ్రామ శాఖలు కమిటీలుగా ఏర్పడి నిధి వసూళ్లకు ప్రణాళిక వేసుకొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, ఏపూరి లతాదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ, కారేపల్లి, కామేపల్లి మండలాల కార్యదర్శులు పాపిని సత్యనారాయణ, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉంగరాల సుధాకర్, పుచ్చకాయల వెంకటకృష్ణ, తాతా వెంకటేశ్వర్లు, బానోతు దలేసింగ్, జనంశెట్టి భూషయ్య, నామ అప్పారావు, పాటి అంతరామయ్య, పురం వెంకట్, వెంకటరెడ్డి, బండి శ్రీను, బాబు సింగ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# హైఫై దొంగ అరెస్ట్

**- కారు.. 66 లక్షల సొత్తు రికవరి**





ప్రజాపక్షం/ఖమ్మం క్రైం : చూడటానికి హుందాగా కనిపిస్తాడు.. వంటి మీద విలువైన బంగారు అభరణాలు ధరిస్తాడు...కారులో తిరుగుతాడు..బెంగళూరు, హైదరాబాద్, గోవా వంటి నగరాల్లో ఫైవ్‌స్టార్ హోటల్లో బస చేస్తాడు. దేశంలో చూడదగిన పర్యటక ప్రాంతాలు, మహా నగరాలు చూసివస్తుంటాడు. ఇంతగా ఖర్చుపెడుతూ జల్సాలు చేస్తున్నాడంటే ఆస్తిపరుడో..సాఫ్ట్‌వేర్ ఉద్యోగో అనుకుంటే పొరపడ్డట్టే.. ఇతగాడి వృత్తి చోరీలకు పాల్పడటం.. నగరాలు, పట్టణాలలో కారులో తిరుగుతూ పగటిపూట తాళం వేసిఉన్న ఇళ్లను ముందుగా రెక్కి చేశాడు. అనంతరం పగలు, రాత్రి తేడాలేకుండా దొంగతనాలకు పాల్పడి అందినంత దొచుకుంటాడు. మకాం మారుస్తూ జల్సాగా జీవిస్తున్న అతగాడు చివరికి ఖమ్మం పోలీసులకు చిక్కాడు. శుక్రవారం ఖానాపురం పోలీసు స్టేషన్ పరిధిలో ఎస్ఆర్‌గార్డెన్స్ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులను చూసి తప్పించుకునే ప్రయత్నంచేశాడు. గమనించిన పోలీసులు అడ్డుకుని అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా అతని నేర చరిత్ర బయటపడింది. అతని దొంగతనాల చిట్టా తెలుసుకుని పోలీసులే అవాక్కయ్యారు. ఇందుకు సంబంధించి ఖమ్మం టౌన్ ఏసిపి ఎస్‌వి రమణమూర్తి ఖానాపురం పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మిడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా వేటపాలెం గ్రామానికి చెందిన మిక్కిలి వంశీకృష్ణ అలియాస్ శామ్‌రిచర్డ్ (42) హైదరాబాద్ ఎల్‌బినగర్‌లో ఉంటున్నాడు. జీవితంలో గొప్పగా బతకాలని భావించి పద్దేళ్ల వయస్సులోనే ఇంట్లోవారికి తెలియకుండ సొంత ఊరు వదిలి పరారై హైదరాబాద్‌కు చెరుకున్నాడు. స్థానిక జిరాక్స్ సెంటర్‌లో కొంత కాలం వర్కర్‌గా పనిచేశాడు. వచ్చే జీతం సరిపోక సులువుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఎల్‌బినగర్, సరూర్‌నగర్, ఎస్ఆర్ నగర్, కుక్కట్‌పల్లి, జీడిమెట్ల, నర్సింగ్ తదితర ప్రాంతాల్లో తాళం వేసిఉన్న ఇండ్లను ఎంచుకుని చోరీలకు పాల్పడ్డాడు. ఇందుకు సంబంధించి ఆయా పోలీసు స్టేషన్‌లో వంశీకృష్ణపై కేసులు సైతం నమోదుఅవడంతో పాటు జైలుకు సైతం వెళ్లాడు. తిరిగి జైలు నుంచి బయటకు వచ్చినా అతనిలో మార్పు రాలేదు. తిరిగి దొంగతనాలు ప్రారంభించాడు. అలా దొంగిలించిన డబ్బుతో బెంగళూరు, గోవా, హైదరాబాద్‌లో పలు స్టార్‌హోటళ్లలో బస చేసి విలాసవంతంగా గడిపాడు. ఇతగాడి చోరీల విషయం అక్కడి పోలీసులకు తెలయడంతో మకాం మర్చాడు విజయవాడ, ఖమ్మం నగరాలను టార్గెట్ చేశాడు. ఈ నేపధ్యంలో ఖమ్మం నగరంలోని వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్, ఖానాపురం హవేలీ, ఖమ్మం రూరల్ ప్రాంతాలతో పాటు నేలకొండపల్లి, కూసుమంచి, వైరా తదితర పోలీసు స్టేషన్ల పరిధిలో 20 దొంగతనాలకు పైగా చేసినట్లు పోలీసుల విచరణలో వంశీకృష్ణ అంగీకరించాడు. చివరికి శుక్రవారం ఖానాపురం పరిధిలో పోలీసులకు చిక్కాడు. నిందితుడి నుంచి 18.50 లక్షల (ప్రస్తుతం విలువ 51.00 లక్షలు) విలువ చేసే 452 గ్రాముల బంగారు వస్తువులు, 15 లక్షల రూపాయల కారుతో సహా మొత్తం రూ.66.00 లక్షలు విలువైన చోరి సొత్తును రికవరిచేసుకునకున్నట్లు ఏసిపి తెలిపారు. ఈ కేసులో నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన ఖానాపురం హవేలీ పోలీసు స్టేషన్ సిఐ భానుప్రకాశ్, ఎస్ఐ శ్రవణ్‌కుమార్, కానిస్టేబుళ్లు వి.బాబు, వి.హరికృష్ణలను ఏసిపి ఈ సందర్భంగా అభినందించారు.

# వైరాలో బిసి బంద్ ప్రశాంతం

**బంద్‌కు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్**





ప్రజాపక్షం/వైరా: బిసిలకు పార్టీ 42% రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బంద్‌లో భాగంగా శనివారం వైరాలో అఖిలపక్ష పార్టీలు అన్ని బంద్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ, కాంగ్రెస్, సిపిఎం, బిఆర్ఎస్, బిజెపి, తెలుగుదేశం, ఆమాద్మీ, సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్‌తో పాటు బిసి సంఘాలు ఈ బంద్‌లో పాల్గొన్నాయి. స్థానిక రింగు రోడ్డు నుండి పాత బస్టాండ్ వరకు వివిధ పార్టీలు ర్యాలీ నిర్వహించాయి. అనంతరం రింగు రోడ్డు వద్ద జరిగిన సమావేశంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ బంద్‌కి సంఘాభావం తెలిపారు. ఈ సందర్భంగా రాందాస్‌నాయక్ మాట్లాడుతూ బిసిల అభివృద్ధికి 42% రిజర్వేషన్ కల్పించాలని, శాసనసభలో బిల్లు ఆమోదించి గవర్నర్‌కి పంపించడం జరిగిందని, ఆ బిల్లును గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉందని, తక్షణమే బిసిల మనోభావాలను కాపాడే విధంగా 42% ఆమోదించాలని అన్నారు. అనంతరం పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ బిసిల కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిన 42% రిజర్వేషన్ తక్షణమే అమలు చేసి బిసిల ఎదుగుదలకు సహకరించాలని, ఆమోదించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, బిఆర్ఎస్, తెలుగుదేశం, సిపిఐ ఎంఎల్ మాస్, బిసి సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

# కొణిజర్లలో బంద్ సక్సెస్



ప్రజాపక్షం/కొణిజర్ల : మండల కేంద్రం కొణిజర్లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతు అఖిలపక్షం ఆధ్వర్యంలో బిసి బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో నిర్వహించిన శనివారం నిర్వహించిన బంద్ సక్సెస్ అయింది. మండలకేంద్రంతోపాటు మండలంలోని పల్లుగ్రామాల్లో బంద్ ప్రశాంతంగా జరిగింది. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా బాబు, స్వర్ణ రమేష్, కంపసాటి వెంకన్న, అడపా బాబు, కొమ్మిన్ని వెంకయ్య, గొడ్డుగొర్ల శ్రీను, తండు సోమయ్య, పెనుగొండ వెంకటి, యాసా వెంకటేశ్వరరావు, పిపిరావు, పాపిట్ల ఏసు, అఖిలపక్షం నాయకులు తాళ్లపల్లి కృష్ణ, భూక్యా వీరభద్రం, చల్లా నారాయణ, యాసా వెంకటేశ్వర్లు, పాశం అప్పారావు, తాతా సుధాకర్, పరికపల్లి శ్రీను, మిట్టపల్లి శ్రీను పాల్గొన్నారు.

# సర్వజ్ఞలో దీపావళి సంబురాలు



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో దీప కాంతుల ఉత్సవంను అట్టహాసంగా నిర్వహించారు. శనివారం ఉత్సవాల్లో భాగంగా పాఠశాల మొత్తం రంగు రంగుల పూలతో శోభాయమానంగా అందంగా అలంకరించారు. ప్రతి మూలనా మంచి కాంతులు నింపే దీపాలు వెలిగించారు. తొలుత లక్ష్మీ దేవి విగ్రహాన్ని పలు రకాల పుష్పాలతో అందంగా అలంకరించి దీపావళి వేడుకలను ప్రారంభించినట్లు పాఠశాల ఛైర్మన్ ఆర్‌వి నాగేంద్రకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి దీపావళి ప్రాముఖ్యతపై స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇచ్చారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయాన్ని దీపావళి సూచిస్తుందని ఆయన వివరించారు. తల్లిదండ్రుల పర్యవేక్షణలో విద్యార్థులు జాగ్రత్తగా బాణసంచా కాల్చాలని సూచించారు. ధ్వని, వాయు కాలుష్యాన్ని కలిగించే టపాసులు వినియోగించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెజొనెన్స్‌లో దీపావళి వేడుకలు



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ పాఠశాలలో దీపావళి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగను కాలుష్యరహితంగా, పర్యావరణ హితంగా జరుపుకోవాలని, తారాజువ్వలను ఆకాశమే హద్దుగా అభివృద్ధి పథంలో దూసుకుపోవాలన్నారు. దీపావళి ప్రత్యేకతను తెలియజేస్తూ చెడుపై మంచి విజయానికి చిహ్నంగా దీపావళిని జరుపుకుంటామన్నారు. డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ పర్యావరణ హితమైన దీపాల వెలుగులతో దీపావళి జరుపుకోవాలని విద్యార్థులకు సూచించారు. టపాసులు కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బిఎస్ఎన్ఎల్ దీపావళి బోనాంజ



ప్రజాపక్షం/ ఖమ్మం : బిఎస్ఎన్ఎల్ దీపావళికి బంపర్ బోనాంజ ప్రకటించింది. నెల రీచార్జ్ ఒక రూపాయికే ఇవ్వడంతో పాటు ఫ్రీ సిమ్ కూడా ఇవ్వనున్నట్లు ప్రకటించింది. దీపావళి పండుగను పురస్కరించుకుని రూపాయి సిమ్ ఇవ్వడంతో పాటు రోజుకు 2జిబి డేటా, 100 ఎస్ఎంఎస్‌లు, 30 రోజుల కాలవ్యవధితో అద్భుతమైన కొత్త ప్లాన్‌ను ప్రవేశపెడుతున్నట్లు బిఎస్ఎన్ఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రాజశేఖర్ బాబు తెలిపారు. ఈ ప్లాన్ నవంబర్ 15 వరకు ఉంటుందని ఇది పోర్టబిలిటి కూడా వర్తిస్తుందని తెలిపారు. కొత్త కస్టమర్లకు ఈ సిమ్ సౌకర్యం కూడా కల్పిస్తున్నామని రాజశేఖర్‌బాబు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మొబైల్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇతర వివరాలకు బిఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ సెంటర్లలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజిఎంలు రఘురాం, శ్రీనివాస్, సుధీర్, ఎస్‌డిఈలు రవికుమార్, రాంబాబు, అశోక్, స్రవంతి లతో పాటు మార్కెటింగ్ జెఈ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# విత్తన మొక్కజొన్న సాగుపై అవగాహన



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామంలో విత్తన మొక్కజొన్న సాగు రైతులకు జిల్లా వ్యవసాయ అధికారి దనసరి పుల్లయ్య, వైరా డివిజన్ వ్యవసాయ సంచాలకులు తుమ్మలపల్లి కరుణ అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య మాట్లాడుతూ విత్తన మొక్కజొన్న సాగు చేయు రైతులు ప్రతిఒక్కరూ కూడా ఏజెంట్ల నుండి అగ్రిమెంట్ తీసుకొని మాత్రమే విత్తనం మొక్కజొన్న సాగు చేయాల్సిఉందిగా సూచించారు. అంతేకాకుండా సిసిఐకు ప్రతి అమ్మే రైతులు ముందుగా వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద స్లాట్ బుక్ చేయించుకున్న తర్వాతనే పత్తిని అమ్ముకోవాలి. పత్తి సాగు చేసినటువంటి రైతులు ప్రతిఒక్కరూ కూడా పంట నమోదు యాప్‌లో వారి యొక్క నెంబర్లను అప్‌డేట్ చేయించుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మయాన్ మంజుఖాన్, వ్యవసాయ విస్తరణ అధికారి మేడా రాజేష్, రైతులు మేడిశెట్టి కృష్ణ, గొల్లపూడి హరినాథ్‌బాబు, చింతనిప్పు మురళీధర్, కొల్లి శ్రీనివాసరావు, హనుమంతరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల అమలుతోనే బిసిలకు సామాజిక న్యాయం

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా
- బంద్ సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో ర్యాలీ, నిరసన



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** 42 శాతం రిజర్వేషన్లు అమలుతోనే బిసి వర్గాలకు సామాజిక రాజకీయ రంగంలో న్యాయం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. రాష్ట్ర బిసి సంఘాల పిలుపులో భఆగంగా శనివారం నిర్వహించిన బంద్ విజయవంతమైంది. సిపిఐతో పాటు ఇతర రాజకీయ పక్షాలు, బిసి, సామాజిక, ఉద్యోగ, కార్మిక, ప్రజా సంఘాల విజ్ఞప్తి మేరకు వాణిజ్య, వ్యాపార రంగాలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు మూతపడ్డాయి. రవాణా రంగ కార్మికులు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నాయి. బంద్ సందర్భంగా సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశఆరు. పార్టీ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్ నుండి ప్రధాన సెంటర్ల మీదుగా పోస్టాఫీస్, అంబేద్కర్ సెంటర్ వరకు మోటార్ సైకిల్ భారీ ర్యాలీ నిర్వహించారు. రిజర్వేషన్ల విష?ంలో కేంద్రంతీరును ఎండగడుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ బిసిల రిజర్వేషన్ అంశాన్ని రాజకీయ కోణంలో కాకుండా వారి వెనుకబాటు, జనాభాప్రాతిపదికన చూడాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో రిజర్వేషన్ల సమస్యను పరిష్కరించాలని కోరారు. మెమెంతో.... మాకంత అంటున్న బిసిల నినాదం, డిమాండ్ న్యాయమైందని, వారికి గొంతెమ్మ కోరిక కాదని, కేంద్రపాలకులు గుర్తించి రిజర్వేషన్ అమలుకు చట్టబద్ధత కల్పించి తమ చిత్తశుద్దిని నిరూపించుకోవాలన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యమం రగులుతుంటే కేంద్ర పెద్ద నోరుమెదపక పోవడం వెనుక ఆంతర్యమేమిటన్నారు. రాష్ట్ర బిజెపి, బిజేపి ప్రజాప్రతినిధులు తెలంగాణ ప్రజల పక్షమా, ఇక్కడి ప్రజల ఆకాంక్షను గౌరవించని మోడి పక్షమా తేల్చి చెప్పాలన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే వ రకు వారి పక్షాన సిపిఐ పోరాటాలు సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళీ, జిల్లా సమితి సభ్యులు వంగా వెంకట్, గెడ్డాడు నగేష్, భూక్య శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, కె రత్నకుమారి, ధనలక్ష్మి , నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్,సత్యనారాయణ చారి, బత్తుల రమేష్, సురేష్, షహీమ్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# బిసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలి



**ప్రజాపక్షం/పాల్వంచ :** బిసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని బిసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం జరిగిన బంద్ పాల్వంచలో సంపూర్ణ జరిగింది. జేఏసి కన్వీనర్ కొదుమూరి సత్యనారాయణ, పట్టణ కమిటి కన్వీనర్ కటుకూరి రవి, కో కన్వీనర్ గొర్రె గోపాల్‌ల ఆధ్వర్యంలో జరిగిన బంద్‌కు అన్ని రాజకీయ, ప్రజా సంఘాలు మద్దతునిచ్చాయి. ఈ సంధర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం నేతృత్వంలో ఆ పార్టీ శ్రేణులు చంద్రా రాజేశ్వరరావు భవన్ నుండి ప్రదర్శనగా అంబేద్కర్ సెంటర్‌కు తరలివెళ్ళారు. ఈ సంధర్భంగా రాస్తారోకో నిర్వహించారు. ముందుగా జరిగిన సభలోముత్యాల విశ్వనాధం మాట్లాడుతూ బిసీలకు రిజర్వేషన్‌లు కల్పించటంలో కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ, ప్రధానమంత్రి నరేంద్రమోడీ మోకాలడ్డుతున్నారని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి గవర్నర్‌కు పంపించారని దానిని ఆమోదించకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకొందని మండిపడ్డారు. బిసి బిల్లు విషయంలో బిజేపి రెండు నాల్కల ధోరణి అవలంభిస్తున్నదని విమర్శించారు. బిసిలకు ఎట్టి పరిస్థితిలోనైనా 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీని కోసం సిపిఐ ఎలాంటి ఉద్యమాలకైనా సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి, జిల్లా కమిటి సభ్యులు వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, వి. పద్మజ,నిమ్మల రాంబాబు, ఏఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకటరావు, శెట్టి చేరాలు, సతీష్, కరీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఎడవల్లి క్రిష్ణ, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు సొసైటీ వైస్ చైర్మన్ కాంపల్లి కనకేష్, సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, పట్టణ, మండల అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్, పూసల విశ్వనాధం, బిజేపి జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు, జయంత్, టిడిపి నాయకులు కనగాల అనంతరాములు, ఎస్‌సి, ఎస్‌టి నాయకులుదాసరి నాగేశ్వరరావు, కాల్వ ప్రకాష్, కేసూలాల్, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో బిసి బంద్ ప్రశాంతం, విజయవంతం




**ప్రజాపక్షం/మణుగూరుః** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ సంఘాలు ఇచ్చిన బంద పిలుపులో భాగంగా సిపిఐ పార్టీ నాయకులు స్వచ్ఛందంగా తెల్లవారు జామున 3 గంటల నుంచి బీసీ సంఘాలతో కలిసి మణుగూరు ఆర్టీసీ డిపో ముందు బస్సులు బయటకు రాకుండా ఆందోళన కొనసాగించారు. తెల్లవారుజాము నుండి సెంటర్లో తిరుగుతూ బంద్ నిర్వహించారు. అనంతరం బైక్ పై ర్యాలీ నిర్వహిస్తు బీసీ బంద్ జయప్రదం చేయాలని వారు నినాదాలు చేశారు. అనంతరం బీసీ సంఘాలు తో వివిధ రాజకీయ పార్టీల తో కలిసి సురక్ష బస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహిస్తు అంబేద్కర్ సెంటర్ లో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపు విజయ వంతం అయిందని, రిజర్వేషన్ అమలు జరిగితే బీసీలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృధి చెందుతారని ఉద్దేశం తో కొందరు బీసీ రిజర్వేషన్ ను కోర్టులకు వెళ్లి అడ్డుకుంటున్నారని, అన్ని పార్టీలు మద్దతు ఇచ్చినప్పుడు అసలు అడ్డుకునే వారు ఎవరని వారు ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పైన స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. తెల్లవారుజాము నుండి ఈ కార్యక్రమంలో సిపిఐ మణుగూరు మండల, పట్టణ కార్యదర్శిలు జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు రాయల బిక్షం, పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్ , కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, కనితి సత్యనారాయణ, మంగి వీరయ్య, మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్, ఎస్‌కె. సర్వర్ పాల్గొన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బిసి సంఘాలతో కలిసి జరిగిన ర్యాలీ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, జిల్లా సమితి సభ్యులు, ఎడారి రమేష్, రుద్ర నాగరాజు, పాయం శీను, అదెర్ల రాములు, పులిగిల్ల రమేష్, మహిళా సమైక్య కార్యదర్శి బోలగాని సమ్మక్క, కోడిమల్ల, సుజాత, దుబ్బాక ప్రమీల ఎస్డీ ఉమర్, మాజీ ఎంపీటీసీ పాయం లక్ష్మయ్య, నిమ్మల భాస్కర్, బాడిస చిన్నారావు, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.


# సొంతగూటికి రామి రెడ్డి

**ప్రజాపక్షం/ దుమ్ముగూడెంః** దుమ్ముగూడెం సిపిఐ మండల సహాయ కార్యదర్శిగా బాద్యతుల చేపట్టిన నోముల రాంరెడ్డి గత ఎన్నిక సమయంలో సిపిఐ ని వీడి బిఆర్‌యస్ పార్టీలో చేరారు. శనివారం రాష్ట్ర సమితి సభ్యులు రావుల పల్లి రవికుమార్, మండల కార్యదర్శి బొల్లోజు వేణు ఆద్వర్యంలో తిరిగి మాతృ పీర్టీ సిపిఐ లో చేరారు. ఈసందర్బంగా పార్టీ కండువ కప్పి సిపిఐ లోకి ఆహ్వానించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు తాటిపూడి రమేష్ , కాక వెంకటేశ్వర్లు, మడకం ముత్తయ్య, అపక తిరుపతి రావు పాల్గోన్నారు.




# బెస్ట్ అవార్డుకు ఎంపికైన ఐటిడిఏ

- ఢిల్లీలో ప్రకటించిన రాష్ట్రపతి ముర్ము




**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచలం ఐటిడిఏ మరోసారి బెస్ట్ అవార్డుకు ఎంపికైంది. భారత రాష్ట్రపతి ఈ అవార్డును ప్రధానం చేశారు. ఐటిడిఏ పరిధిలోని మారుమూల గ్రామాలను విజన్ 2030 నాటికి అభివృద్ధిలోనికి తీసుకొచ్చేందుకు దర్తీ అభాజాన్ జాతీయ గౌరవ అభియాన్, ఆదికర్మయోగి అభియాన్ కార్యక్రమంలో గ్రామాలాభివృద్ధికి అధికారులు చూపిన ప్రతిభకు న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్లో ఈనెల 17న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తమ అవార్డును ప్రకటించినట్లు ఐటిడిఏ పిఓ రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దర్తీ అభాజాన్ జాతీయ అభియాన్ కార్యక్రమంలో భఆగంగా ఐటిడిఏ పరిధిలోని మారుమూల 19 మండలాల్లోని 130 గ్రామాల్లో ఆదికర్మ అభియాన్ ప్రారంభించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సిబ్బంది ఐదు దశాల్లో శిక్షణ కూడా ఇచ్చారు. ప్రతీ గ్రామంలో నెలకొన్న సమస్యలు వారికి కావాల్సిన మౌళిక వసతులు 65 అంశాల్లో 1341 కోట్ల ప్రతిపాదనలను తయారు చేసి పోర్టల్‌లో అప్‌లోడ్ చేశారు. సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా మెలిగి విధులు నిర్వహించి ప్రతిపాదనలు తయారు చేసి సకాలంలో పంపినందుకు ఐటిడిఏకు అవార్డు దక్కడం గర్వకారణంగా ఉందని పిఓ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిఖర్మయోగి అభియాన్ కార్యక్రమంలో ఎంతో బాధ్యతతో ప్రతిభ చూపిన ప్రతీ ఒక్కరినీ పిఓ అభినందించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి




**ప్రజాపక్షం/ఏన్కూరు :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త బీసీ బంద్ లో భాగంగా శనివారం ఏన్కూరు లో అఖిలపక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ నిర్వహించారు. ప్రధాన సెంటర్లో ఎమ్మెల్యే రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. తక్షణమే బీసీలకు 42 శాతం అమలు సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ బీసీ బిల్లు సాధించేవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన బిల్లును కేంద్ర ప్రభుత్వం నొక్కిపడుతుందని ఆరోపించారు. రాజకీయ భేషజాలకు పోకుండా గవర్నర్ దగ్గర ఉన్న బిల్లును వెంటనే ఆమోదింప చేయాలని కోరారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకటేశ్వరరావు, ఏ బ్లాక్ అధ్యక్షులు వేముల కృష్ణ ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ గుగ్గులోత్ లచ్చిరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర కుమార్, నాయకులు మేడ ధర్మారావు, భూక్య లాలు నాయక్, పఠాన్ మజీద్ ఖాన్, గిద్ద గిరి సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి దంతే బోయిన నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, అమరనేని వీరభద్రం టిడిపి నాయకులు ఆరెం రామయ్య, జనసమితి జిల్లా కార్యదర్శి వర్ధబోయిన బాబు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్లూరి వెంకటప్పయ్య, బిజెపి నాయకులు కొవ్వూరి నాగేశ్వరరావు, జాస్తి జనార్ధన్, మాలోత్ నరసింహారావు, వరశంకర్ ప్రసాద్, శోభన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన గిరిజన జోనల్ క్రీడలు



**ప్రజాపక్షం/పాల్వంచ :** క్రీడల వలన మానసిక ఉల్లాసంతో పాటుగా క్రమశిక్షణ అలవడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందు అన్నారు. ఐటిడిఏ అధికారి బి. రాహుల్ ఆదేశాలతో మండల పరిధి కిన్నెరసాని మోడల్ క్రీడా పాఠశాలలో 17వ, తేదీ నుండి 18వ, తేదీ వరకు రెండు రోజుల పాటు నిర్వహించి గిరిజన జోనల్ స్థాయి క్రీడలు శనివారం ముగిశాయి. రెండవ రోజు బాలికలకు ఖోఖో, కబడ్డీ, వాలీ బాల్, అథ్లెటిక్స్, చెస్, క్యారమ్స్,టెన్నికాయిట్స్ వంటి పలు క్రీడలను అండర్ 14, అండర్ 17 విభాగాల్లో నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగిన క్రీడల్లో 210 మంది బాలురు, 150 మంది బాలికలు పాల్గొన్నారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. జోనల్ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు నవంబర్‌లో జరిగే జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. కాగా రెండవ రోజు జరిగిన బాలికల క్రీడలను డివిజన్ ఏఎస్ఓ వెంకటనారాయణ, పిడి బాల సుబ్రమణ్యం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఏ. నగేష్, కే. నరసయ్య, ఎం. రాంబాబు, టి. అంజయ్య, జి. రవి, నాగమణి, వార్డెన్ పోలెబోయిన వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సుజాతనగర్ పోలీస్ స్టేషన్ తనిఖీ



**ప్రజాపక్షం/సుజాతనగర్ః** సుజాతనగర్ పోలీస్ స్టేషన్‌లో పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, బాధితులకు ఎల్లప్పుడూ న్యాయం చేయాలని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్ తెలిపారు. శనివారం సుజాత నగర్ మండలంలోని పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీల్లో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ పని తీరును, రికార్డులను పరిశీలించారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చూడాలని తెలిపారు. పోలీస్ యూనిఫామ్స్, ఆయుధాలు, స్టేషనరిను పరిశీలన చేశారు. సిబ్బంది విధులు పట్ల సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. రికార్డులన్నీ సక్రమంగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్సై రమాదేవిని, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ రాయల వెంకటేశ్వర్లు, సుజాతనగర్ ఎస్ఐ మాలోత్ రమాదేవి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, బండి వెంకట్, కానిస్టేబుల్ మురళి, సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి బంద్ దేని కోసం..



## -ఇక్కడ మద్దతు - అక్కడ అడ్డగింత

**ప్రజాపక్షం/ ఖమ్మం :** బిజెపి వ్యవహారం చాలా వింతగా ఉంది. అర్థం కానీ రాజకీయాలతో దేశ ప్రజలను ఇబ్బందులు పెడుతున్న బిజెపి బిసిల రిజర్వేషన్‌లోనూ ద్వంద వైఖరిని అవలంభిస్తుంది. 42 శాతం రిజర్వేషన్ల కోసం బిసి జేఏసి బంద్‌కు పిలుపునిచ్చింది. ఆ బంద్‌కు బిజెపి మద్దతు ప్రకటించడంతో పాటు జెండాలు పట్టుకుని ప్రదర్శన చేయడం పట్ల రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌ను కల్పిస్తూ శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి గవర్నర్ ఆమోదానికి పంపింది. గవర్నర్‌కు పంపడంతో పాటు తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చి బిసిలకు రిజర్వేషన్ కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. గవర్నర్ నుంచి ఆమోదం రాకపోవడంతో తొమ్మిదవ నెంబర్ జీవోను విడుదల చేసి స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌ను కల్పించింది. పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రధాన మంత్రిని కలిసేందుకు ప్రయత్నించినా అవకాశం ఇవ్వలేదు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగిన ఆందోళనకు సైతం బిజెపి మద్దతు ప్రకటించ లేదు. కేంద్రంలో బిసి రిజర్వేషన్‌ను అమలు చేయాల్సిన స్థానంలో ఉన్న బిజెపి అమలు చేయకుండా బంద్ పేరుతో తెలంగాణ బిసి సమాజాన్ని వంచించే ప్రయత్నం చేస్తుందన్న ఆరోపణలను వ్యక్తం చేస్తున్నారు. బిజెపి బంద్‌లో పాల్గొన్నప్పటికీ బిజెపి బంద్‌కు ప్రజల నుంచి ఎక్కడ కనీస స్పందన లభించ లేదు. మిగిలిన రాజకీయ పార్టీలు , సామాజిక కుల సంఘాలు, బిసి ఐక్య వేదిక బిజెపి గురించి కనీసం పట్టించుకోలేదు. మొత్తంగా బిజెపి వ్యవహారం తెలంగాణ సమాజానికి కొంత మేర అవగతమైనట్లు కనిపిస్తుంది. ఇప్పటికైనా బిజెపి ద్వంద వైఖరిని విడనాడి తక్షణం బిసి రిజర్వేషన్ బిల్లును అమలు చేసేవిధంగా తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని తెలంగాణ సమాజం కోరుతుంది.

# క్రీడాపోటీల్లో యూనివర్సల్ పాఠశాల పతకాల పంట





**ప్రజాపక్షం/తల్లాడ :** మండలస్థాయి పాఠశాలస్థాయి క్రీడాపోటీల్లో మండలపరిదిలోని యూనివర్సల్ పాఠశాల విద్యార్థులు పతకాలపంట పండించారు. గత మూడురోజులుగా డాన్‌బోస్కో పాఠశాలలో మండల స్థాయి క్రీడాపోటీలు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. ఈ పోటీల్లో అత్యధిక పతకాలు యూనివర్సల్ విద్యార్థులు సాధించారు. బాలుర విభాగంలో సీనియర్ బాయ్స్ ఖోఖోలో మొదటి స్థానంలో నిలిచింది. సీనియర్ బాలికల విభాగంలో ఖోఖోలో ప్రధమస్థానంలో నిలిచింది. కబాడీ, వాలీబాల్ రన్నర్‌గా గెలుపొందారు. జూనియర్ బాలుర విభాగంలో ఖోఖో రన్నర్స్, జూనియర్ గర్ల్స్ విభాగంలో ఖోఖో మొదటి బహుమతి గెలుచుకున్నారు. అథ్లెటిక్స్ విభాగంలో సీనియర్ 800 మీటర్స్, షాట్‌పుట్, లాంగ్‌జంప్‌లో పి సాయిచరణ్ కి రెండో బహుమతి లభించింది. సీనిర్స్ గర్ల్స్ లాంగ్‌జంప్ 100 మీటర్స్ ఎన్ భార్గవి రెండోబహుమతి సాధించింది. సీనియర్ షాట్‌పుట్ నందు వి నందిని రెండో బహుమతి గెలుచుకుంది. జూనియర్ గర్ల్స్ లాంగ్ జంప్ నందు బి వేదవతి, రెండో బహుమతి సాధించింది. షాట్‌పుట్ నందు ఎస్‌కె ఆఫ్రిన్ రెండో బహుమతి సాధించింది. విజయం సాధించిన విద్యార్థులను పిఇటి నాగేశ్వరరావు, ప్రసన్నన్, డైరెక్టర్ మేరీ సోఫియా, ఉపాధ్యాయులు అభినందించారు.

# రాష్ట్రంలో 42% బీసీ రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి

**ప్రజాపక్షం/సుజాతనగర్:** రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ ను వెంటనే అమలు చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు బంద్ పిలుపుమేరకు సుజాతనగర్ మండలంలో సంపూర్ణంగా బంద్ జరిగింది. ఈ సందర్భంగా సుజాత నగర్ మండల కేంద్రంలో సిపిఐ, కాంగ్రెస్, సిపిఎం, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాసంఘాల బాధ్యులు స్వచ్ఛందంగా బందు పాటించారు. ప్రధాన సెంటర్లో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అమలు పరచకుండా చేస్తున్నారని మండిపడ్డారు. బీసీలకు రిజర్వేషన్ అమలు చేయకపోతే మరింత ఉద్యమాలను ఉదృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కోమరి హనుమంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు దసురు, ఏఐటీయూసీ



మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ , కాంగ్రెస్ జిల్లా నాయకులు మండే హనుమంతరావు, శేఖర్, సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్, టిఆర్ఎస్ నాయకులు బత్తుల వీరయ్య, అఖిలపక్ష నాయకులు, ప్రజాసంఘాల బాధ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరుతో పెద్ద మొత్తంలో వసూళ్లు..!

**ప్రజాపక్షం/పాల్వంచ :** పాల్వంచ కేటిపిఎస్ కర్మాగారంలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నమ్మబలికి నిరుద్యోగుల నుండి భారీ మొత్తంలో నగదును తీసుకొని మోసం చేసిన సంఘటన ఆలస్యంగా శనివారం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో మధ్యవర్తి ప్రాణాలను కోల్పోవటం పట్టణంలో తీవ్ర కలకలం రేపింది. సెల్ఫీ వీడియోలో పేర్కొన్న వివరాల ప్రకారం పాత పాల్వంచకు చెందిన కొల్లిపాక శ్రీనివాసరావు అనే వ్యక్తి తనకు కేటిపిఎస్ ఉన్నతాధికారులతో దగ్గరి సంభంధాలు ఉన్నాయంటూ ప్రజలను నమ్మించాడు. మాయ మాటలకు పలువురు నిరుద్యోగులు ఆయన బుట్టలో పడ్డారు. లక్షల రూపాయలు ఆయన చేతిలో పోశారు. సుమారు 40 లక్షలకు పైగా అతడి ఖాతాలో జమయ్యాయి. ఎంతకూ ఉద్యోగాలు రాకపోవటంతో ఉద్యోగాలు ఎప్పుడు వస్తాయంటూ బాదితులు నిలదీశారు. దీనితో కొద్ది రోజులు ఓపిక పట్టండి ఉద్యోగాలు వస్తాయని నమ్మించాడు. కాలయాపన చేశాడు.

### మధ్యవర్తి సైదులు ఆత్మహత్య సెల్ఫీ వీడియో :

ఈ వ్యవహారంలో మధ్యవర్తిగా ఉన్న అనుముల సైదులు 8 లక్షలు, అతడి బామ్మర్థి నాలుగు లక్షలు చెల్లించారు. ఎంతకూ ఉద్యోగాలు రాలేదు. ఉద్యోగాల కోసం డబ్బులు ఇచ్చిన వారు అడగటం మొదలుపెట్టారు. కొందరికి తన భార్య నగలు విక్రయించి చెల్లించాడు. నగదు చెల్లించిన మరి కొందరికి తిరిగి ఇవ్వకపోవటంతో సైదులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యాడు. ఇచ్చిన డబ్బులుతిరిగి ఇవ్వకపోగా శ్రీనివాసరావు నుండి వస్తున్న బెదిరింపులు తట్టుకోలేకపోయాడు. దీనితో 2024 మే 12వ, తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకొన్నాడు. తన మరణానికి ముందు తీసిన సెల్ఫీ వీడియోలో తాను కొల్లిపాక వెంకటేశ్వరరావు మాయ మాటలకు నమ్మి మోసపోయానని, నా మరణానికి శ్రీనివాసరావే కారణమని చెప్పాడు. అట్టి వీడియో శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కాగా సైదులు జ్వరంతో బాదపడుతూ 2025లో మృతి చెందాడని మరికొందరు అంటున్నారు. ఏది నిజమో, ఏది అబద్దమే అధికారులు జరిపే విచారణలో వస్తుందని అంటున్నారు. ఏది ఏమైనా సెల్ఫీ వీడియో వెలుగులోకి రావటంతో పట్టణంలో కలకలం రేగింది.

### ఇంత వరకు ఫిర్యాదు రాలేదు :

ఈ విషయంపై పాల్వంచ పట్టణ ఎస్ఐ సుమన్‌ను వివరణ కోరగా ఇంత వరకు ఎవరూ ఫిర్యాదు చేయలేదని చెప్పారు.

# అనారోగ్య బాధితునికి బీమా పరిహారం చెల్లించండి

**ప్రజాపక్షం/ ఖమ్మం లీగల్ :** ఆరోగ్య బీమా పథకం పాలసీలో వినియోగదారులుగా ఉండి అనారోగ్యానికి గురైన బాధితునికి వైద్య ఖర్చుల బీమా పరిహారం చెల్లించాలని ఖమ్మం జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కారం కమిషన్ ఛైర్మన్ వి. లలిత, సభ్యురాలు ఎ. మాధవిలత లు తీర్పునిచ్చారు. ఖమ్మంజిల్లా మధిర మండలంకు చెందిన బలగం స్వరూపరాణి స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలో కుటుంబ సభ్యులతో కలిసి పాలసీ తీసుకున్నారు. ఇందు కోసం రూ.15,287 వెచ్చించారు. ఐదు లక్షల పరిమితి గల ఈ క్యాష్‌లెస్ పాలసీ తీసుకున్న కొద్ది రోజులకు అనారోగ్యం పాలైనట్లు ఖమ్మం పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందానన్నారు. తనకు స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ నుంచి రావాల్సిన మొత్తం రాలేదని వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించారు. న్యాయవాదులు నరేంద్ర స్వరూప్, కొల్లికొండ శరత్‌బాబు, తోట రామాంజనేయులు ద్వారా నివేదించారు. కేసును పరిశీలించిన తర్వాత వైద్య ఖర్చులకు రూ.71,245, వేదనకు గురి చేసినందుకు గానూ రూ.10వేలు, కోర్టు ఖర్చుల నిమిత్తం మరో రూ.10వేలు 45 రోజుల లోపు చెల్లించాలని తీర్పునిచ్చారు.

# బొగ్గు ఉత్పత్తికి చర్యలు చేపట్టాలి

**ప్రజాపక్షం/మణుగూరు:** ఓసి2, పికేఓసి 4 నందు క్వారీలను శనివారం ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఈ అండ్ ఎం డైరెక్టర్ ఎం. తిరుమలరావు సందర్శించారు. ఈ సందర్భంగా మైన్ డి వాటరింగ్ పనులు వేగవంతం చేసి వీలైనంత త్వరగా బొగ్గు ఉత్పత్తి చేసి, ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సూచించారు. అలాగే పికేఓసి నుండి కేసిహెచ్పి వరకు బెల్ట్ కన్వేయర్ సిస్టమ్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పికేఓసి గని క్వారిని సందర్శించి బొగ్గు ఉత్పత్తికి చర్యలు చేపట్టాలని, హాలు రోడ్లు ఎప్పటికప్పుడు వైడనింగ్ చేయాలని సూచించారు. అనంతరం జిఎం కార్యాలయములోని సమావేశ మందిరంలో ఏరియా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, ఏరియా అధికారులు డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమల రావు లకు గౌరవ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ ఆర్ శ్రీనివాస్, ఎస్వో టు జిఎం బి. శ్రీనివాస చారి , ఏఎస్ఓ వెంకట రామారావు, ప్రాజెక్ట్ అధికారి పికేఓసి వీరభద్ర రావు, ప్రాజెక్ట్ అధికారి మణుగూరు ఓసి ఈ. శ్రీనివాస్, డిజిఎం (పర్సనల్) ఎస్. రమేశ్, ప్రాజెక్ట్ ఇంజినీర్ పికేఓసి వీరభద్రుడు, డిజిఎం (కేసిహెచ్పి) మధన్ నాయక్, మేనేజర్ ఎంఎన్ఎఓసి బైరెడ్డి వెంకటేశ్వర్లు, ఇతర ఉన్నత అధికారులు, అధికారులు పాల్గొన్నారు.



# బిసి బంద్ విజయవంతం

**ప్రజాపక్షం/ దుమ్ముగూడెం:** సిపిఐ , కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం బీసి బంద్ విజయవంతం అయింది. అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసందస్థలు , వ్యాపార వర్గాలు స్వచ్ఛందంగా బందుకు మద్దతు తెలిపారు . ఈసందర్భంగా మండల తహశీల్ధార్ , ఎంపిడి కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్బం గా మండల కార్యదర్శి బొల్లోజు వేణు, కాంగ్రెస్ మండల అద్యక్షులు లంకా శ్రీనివాస రావు లు మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం బీసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలలో ఆమోదంతో ప్రవేశ పెట్టిన బిల్లులుకు కేంద్ర ప్రభుత్వం అడ్డుకుందని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్ తో బీసిల అభ్యున్నతికి ఎంతో దోహద పడుతుందన్నారు. రాష్ట ప్రభుత్వం పంపిన బిల్లును ఆమోదించకుండా బిజెపి ద్వంద వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. బిల్లు ఆమోదం పొందే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తాటిపూడి రమేష్ , కాక వెంకటేశ్వర్లు నోముల రాంరెడ్డి , చప్పిడి రాంచంద్రరావు, సాదన పల్లి రవికుమార్ మార్కెట్ కమిటి చైర్మన్ తెల్లం సీతమ్మ, నాయకులు అన్నెం సత్యనారాయణమూర్తి మట్ట వెంకటేశ్వరరావు, పిలక వెంకటరమణ రెడ్డి, బత్తుల శోభన్ బాబు, గడ్డం బాలాజి కోడి చంటి , మోతూ్కరి శ్రీకాంత్ పొడియం సుబ్బరావు, జెట్టి రామకృష్ణ, కొండ పల్లి నరేంద్ర, అల్లాడి వెంకటేష్, అయ్యప్ప రెడ్డి, శ్రీధర్, కొర్సా సీతారాములు ,బర్ల నాగేశ్వరరావు పిట్టా పూర్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.



### బీసి సంఘాల ఐక్య వేధిక ఆద్వర్యంలో

బీసి సంఘాల ఐక్య వేధిక ఆద్వర్యంలో బీసి రాష్ట్ర బందు సంపూర్ణంగా జరిగింది. రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసి సామజిక వర్గ ప్రజలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరు తూ బీసి రాష్ట ఐక్య వేధిక పిలుపు మేరకు మం డల బీసి సంఘాల ఆద్వర్యంలో బం దును విజ య వంతం చేసారు. రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ పర్ణవాల రామయ్యకు వినతి పత్రం అంది ంచారు. పర్ణశాల లనుండి మండల కేంద్రం లక్ష్మీ నగరం వరకు బారీ బైక్ ర్యాలి నిర్వహించారు. ఈసందర్బంగా బీసి ఐక్యవేధిక మండల నాయుకులు పూదోట సూరిబాబు మాట్లాడు తూ బీసి రిజర్వేషన్ అమలు చేయకుండా బీజేపి మోకాళ్లు అడ్డుకుంటుందన్నారు.బీసిలకు మద్ద తు అని చెప్పుకుంటున్న బిజేపి అవలంబిస్తున్న తీరుతో రాబోయో ఎన్నికల్లో గట్టిగా బుద్ది చెప్పడం ఖాయమని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ తెల్లం సీతమ్మ కాంగ్రేస్ , సిపిఐ , సిపియం, బిఆర్ యస్ నాయకులు, అన్నెం సత్యనారాయణ మూర్తి . లంకా శ్రీనివాస రావు, బొల్లోజు వేణు, కారం పుల్లయ్య యలమంచి వంశీ , కణితి రాము డు బీసి సంఘాల నాయకులు ముక్కె శ్రీనివాస్ వేములు వెంకటేశ్వరరావు, బిల్లా శేఖర్ తంతరపల్లి శ్రీనివాసరావు, పుడక పల్లి కరుణాకర్ , సుంకరి సత్యరాకేంద్ర ప్రసాద్ ఆకారపు శ్రీనావాస చారి బొల్లి సత్య నారాయణ, కల్లే పల్లి వెంకట్, బొల్లే రాము, ఎంబడి అర్జునరావు, కంటెం నారాయణ, కల్లాకుల భాష్కర్ ముకెర రాంబాబు, కొమ్మురంజిత్, సురేంద్ర, గోసంగి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

